26–5–26 rakshana main_Layout 1 8/19/2026 5:30 AM Page 1







APTEL/25/A5250

మన రాజధాని

# రక్షణ

నిజం మా బలం

ఎడిటర్ నరేంద్ర

గుంటూరు సంపుటి -1 సంచిక -97 పేజీలు-4 బుధవారం 19 ఆగస్టు 2026 వెల4/-





వివరాలు 2వ పేజీలో

## దిమాగీ నక్సల్స్.. మరో పార్టీ పుట్టుక

◆ప్రధాని నోట మాటరావడం ఆలస్యం..

◆సోషల్ మీడియాలో ఉత్పన్నం

కాక్రోచెస్ అంటూ సుప్రీం చీఫ్ జస్టిస్ చేసిన వ్యాఖ్యల ఆధారంగా కాక్రోచ్ జనతాపార్టీ పుట్టుకు వచ్చింది. ఇటీవల ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద తన సత్తా చాటింది. ఇప్పుడు ఇలాంటిదే మరో పార్టీ పుట్టుకు వచ్చింది. సాయుధ నక్సల్స్‌ను నిర్మూలించామని.. దిమాగీ నక్సల్స్ మాత్రం మిగిలారంటూ ఎర్రకోట వేదికగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రకటించారు. ఈ వ్యాఖ్యల ఆధారంగా కొత్తపార్టీ పుట్టుకువచ్చింది.



వివరాలు 2వ పేజీలో

## నేను కూడా దిమాగీ నక్సలైట్‌నే

ప్రధాని మోడీ వ్యాఖ్యలపై కేజ్రీవాల్ కామెంట్




వివరాలు 3వ పేజీలో

## తెలుగు చిత్ర పరిశ్రమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

సినీ షూటింగ్‌లకు సింగిల్ విండోలో ఉచిత అనుమతులు: మంత్రి కందుల దుర్గేష్

తెలుగు చిత్ర పరిశ్రమకు ఆంధ్రప్రదేశ్‌ను మరోసారి కీలక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. షూటింగ్‌లకు సింగిల్ విండోలో ఉచిత అనుమతులు, సినీ మౌలిక వసతులకు భూకేటాయిం పులతో పరిశ్రమకు పూర్తి సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. విజయవాడలో సినీ కార్యక్రమాలకు మరింత ప్రాధాన్యం ఇస్తామని ప్రకటించారు.





# బీసీలకు 34 శాతం.. రాజ్యాధికారంలో భాగస్వామ్యం!

స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లపై అసెంబ్లీలో సీఎం చంద్రబాబు ప్రకటన

నాడు ఎన్టీఆర్ బాటలోనే నేడు ఎన్డీఏ.. సామాజిక న్యాయమే లక్ష్యం

బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అంటే అంకెల ఆట కాదు.. రాజ్యాధికారంలో వాటా! తరతరాలుగా వెనుకబడిన వర్గాలకు నిర్ణయాధికారంలో స్థానం కల్పించే దిశగా కూటమి ప్రభుత్వం కీలక అడుగు వేసింది. నాడు ఎన్టీఆర్ ప్రారంభించిన సామాజిక న్యాయ బాటలోనే నేడు 34 శాతం రిజర్వేషన్లను అమలు చేసి తీరుతామని సీఎం చంద్రబాబు అసెంబ్లీలో స్పష్టం చేశారు.

వివరాలు 2వ పేజీలో




02

## రాష్ట్రంలో 1.18 లక్షల హెక్టార్లలో కొబ్బరి సాగు

- కోనసీమ కొబ్బరి రైతులకు అండగా ప్రభుత్వం
- దెబ్బతిన్న చెట్టు స్థానంలో కొత్త మొక్క నాటడమే లక్ష్యం
- ఒక్కో మొక్కకు రూ.1,000 సాయం..
- కాలువల్లో పూడికతీతతో ఉప్పునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం
- శాసనసభలో వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

## వినికిడి లోపం ఉన్న విద్యార్థులకు ప్రత్యేక డిగ్రీ కళాశాల



PRESS NOTE

The Government of Andhra Pradesh, vide G.O.Ms.No.16, Department for Women, Children, Differently Abled & Senior Citizens (Prog.II), dated 31.07.2026, has accorded permission to establish a Government Degree College exclusively for Hearing-Impaired Students at Vedullapalli, Bapatla, from the Academic Year 2026–27.

The Degree College for Hearing-Impaired Students has been established under the "Indradanussu – Inclusive Development Programme for Persons with Disabilities", announced by the Hon'ble Chief Minister on the occasion of the International Day of Persons with Disabilities.

Applications are invited from eligible Hearing-Impaired students for admission to the following course for the Academic Year 2026–27:

- Course: B.Com. (Computer Applications as Major) with AI Certification Course
- Sanctioned Intake: 30 Students
- Place: Vedullapalli, Bapatla
- Academic Year: 2026–27

Eligible Hearing-Impaired students are requested to apply for admission and make use of this unique opportunity for higher education, skill development, and enhanced employment opportunities.

...mation please contact the Principal, Government Degree College for Hearing ...o. 9000013633, 9948372899)

(M.Venugopal Reddy)
DIRECTOR (FAC)
Welfare of Differently Abled, Transgender & Senior Citizens
DIRECTOR
Welfare of Differently Abled, Transgender & Sr. Citizens
A.P. VIJAYAWADA

03

వెదుళ్లపల్లిలో ఏర్పాటు.. 30 సీట్లతో బీకాం, ఏఐ సర్టిఫికేషన్ కోర్సు

వినికిడి లోపం ఉన్న విద్యార్థుల ఉన్నత విద్యకు రాష్ట్ర ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. బాపట్ల జిల్లా వెదుళ్లపల్లిలో ప్రత్యేక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేసింది. 2026--27 విద్యా సంవత్సరం నుంచే తరగతులు ప్రారంభం కానుండగా.. బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్‌తో పాటు ఏఐ సర్టిఫికేషన్ కోర్సును అందించనున్నారు.



03

## హైకోర్టులో మీడియేషన్, ఆర్బిట్రేషన్ కేంద్రాలు

సత్వర న్యాయ సేవల విస్తరణకు కేబినెట్ ఆమోదం: మంత్రి ఫరూక్

## సీమ తాగునీటికి తొలి ప్రాధాన్యం

▸2027 జూలై వరకు ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు..

▸ తుంగభద్ర నీటిపై మంత్రి నిమ్మల సమగ్ర సమీక్ష...



03

ఎల్‌నినో ప్రభావంతో నీటి లభ్యత తగ్గే అవకాశాల నేపథ్యంలో రాయలసీమ తాగునీటి భద్రతపై కూటమి ప్రభుత్వం అప్రమత్తమైంది. 2027 జూలై వరకు సీమలో తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు ప్రణాళికతో నీటి నిర్వహణ చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించగా.. తుంగభద్ర నీటి లభ్యతపై మంత్రి నిమ్మల రామానాయుడు సమగ్ర సమీక్ష నిర్వహించారు.

## చరిత్రలో బీసీలు మరిచిపోలేనిరోజు

– రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల కల్పనపై హర్షం

గ్రామీణ ప్రాంతాల్లో 34 శాతం, పట్టణ ప్రాంతాల్లో 33.33 శాతం అమలు



02

## ఓర్వకల్లు డ్రోన్ సిటీకి ప్రపంచవ్యాప్త గుర్తింపు

అన్నిరంగాల్లో పెరిగిన డ్రోన్ వినియోగం

ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్‌తో పారిశ్రామికవేత్తల రాక

డ్రోన్ల ఎగమతితో పెరగనున్న దేశ ఖ్యాతి

డ్రోన్ కంపెనీల సిఇవోలతో రామ్మోహన్ నాయుడు భేటీ




03

# దిమాగీ నక్సల్స్.. మరో పార్టీ పుట్టుక

మొదటి పేజీ తరువాయి



**న్యూఢిల్లీ,ఆగస్ట్18(:** కాక్రోచెస్ అంటూ సుప్రీం చీఫ్ జస్టిస్ చేసిన వ్యాఖ్యల ఆధారంగా కాక్రోచ్ జనతాపార్టీ పుట్టుకు వచ్చింది. ఇటీవల ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద తన సత్తా చాటింది. ఇప్పుడు ఇలాంటిదే మరో పార్టీ పుట్టుకు వచ్చింది. సాయుధ నక్సల్స్‌ను నిర్మూలించామని.. దిమాగీ నక్సల్స్ మాత్రం మిగిలారంటూ ఎర్రకోట వేదికగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రకటించారు. ఈ వ్యాఖ్యల ఆధార ంగా కొత్తపార్టీ పుట్టుకువచ్చింది. మోదీ ఆ వ్యాఖ్యలు చేసిన 24 గంటల్లోనే దిమాగీ నక్సల్ అనే పేరుతో ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్‌లో తెరిచిన పార్టీ ఖాతాలకు అనూహ్య ఆదరణ లభించింది. ఇన్‌స్టాలో 1.81 లక్షలమంది, ఎక్స్‌లో 7000 మంది ఆ ఖాతాలను అనుసరించారు. ఇన్‌స్టాలో దిమాగి నక్సల్ జనతా పార్టీ అనే పేరుతో ఖాతాలు తెరిచారు. యువత ప్రశ్నించడమే కాదు, సమస్యలకు పరిష్కార మార్గాలను కూడా వెతకాలని ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల ఐఐటీ ఢిల్లీ యాభై ఏడవ స్నాతకోత్సవంలో చేసిన వ్యాఖ్యల సంగతి ఎలా ఉన్నా యువత ప్రశ్నిస్తూనే ఉంది. సమస్యలకు పరిష్కారాం చూపాలని ప్రధాని మోడీ అనడం చూస్తుంటే..పాలకులు ఎందుకన్న ప్రశ్న ఉదయిస్తోంది. నిజానికి సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ఎవరిది? అధికారంలో ఉన్న పాలకులదాకాదా అన్నది తేల్చాలి. 2014లో బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పుడు యువతకు ఎన్నో ఆశలు కల్పించింది. ఉద్యోగాల కల్పన, నైపుణ్యాభివృద్ధి, తయారీ రంగం విస్తరణ, పెట్టుబడుల పెంపు, అవినీతి నిర్మూలన, నల్లధనాన్ని వెనక్కి రప్పించడం వంటి అంశాలపై ఎన్నో హామీలు ఇచ్చారు. అవన్నీ మరచిపోవడం మోడీకి తగదు. ఇవన్నీ పక్కన పెట్టి దిమాగీ నక్సల్స్ అని మేధావులను దూషించడం కూడా సరికాదు. ఇప్పటివరకు యువతకు ఎన్ని ఉద్యోగాలు వచ్చాయంటే.. చెప్పలేం. ఆందోళనలు చేస్తున్న యువతను చూసైనా పాలకులు కళ్లు తెరవాలి. పేపర్ లీకేజీలతో విద్యార్థుల ఆశలపై నీల్లు చల్లడం వల్లనే కదా యువత ఆందోళన బాట పట్టింది. నీట్ వివాదం ఈ పరిస్థితికి ఒక ఉదాహరణ మాత్రమే. విద్యార్థులు నెలల తరబడి ఆందోళనలు చేస్తే, వారి సమస్యలను వినడం, విచారణ జరిపించడం, బాధ్యులపై చర్యలు తీసుకోవడం లాంటి పనులను ప్రభుత్వం చేయడంలేదు. పైగా నిరసనకారులకు 'పరిష్కారం మీరే చూపండి' అని చెప్పడం ద్వారా ఏం సందేశాన్ని ఇవ్వదలుచుకున్నారో మేడీ చెప్పాలి. ఈ చర్య నిశితంగా పరిశీలిస్తే ప్రభుత్వం పాలనా బాధ్యతలు నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్నట్టుగా ఉంది. పరిష్కారం చూపాలంటే ముందు యువతకు అధికారంలో భాగస్తామ్యం కల్పించాలి. నిజానికి యువత కోరుతున్నది కూడా ఈ దేశ అభివృద్ధిలో తమను కూడా భాగస్వాముల్ని చేయమని, తమకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించమని అంటున్నారు. తద్వారా వికసిత భారత్‌లో తమను కూడా భాగస్వాములను చేయమంటున్నారు. ఇవి ఏవీ జరగకుండా, అన్నింటికీ దూరంగా ఉంచడం వల్ల అభివృద్ధి ఎలా జరుగుతుందని అనుకుంటున్నారో వివరించాలి. యువత ప్రశ్నలు నీట్‌కే పరిమితం కావాల్సిన అవసరం లేదు. పెరుగుతున్న విదేశీ అప్పు, ధరలు, నిరుద్యోగం, అవినీతి ఆరోపణలు, పరిపాలనలో జవాబుదారీతనం, రాజకీయ ఫిరాయింపులు, దర్యాప్తు సంస్థలు, ఎన్నికల వ్యవస్థ వంటి కీలక సంస్థల స్వతంత్రతపై వ్యక్తమవుతున్న సందేహాలు.. ఇవన్నీ ప్రశ్నించాల్సిన అంశాలే. అయితే ప్రభుత్వం తన అధికారాన్ని ప్రశ్నను అణచడానికి కాకుండా, సమస్యను పరిష్కరించడానికి వినియోగిస్తే అసలు సమస్యే ఉండదు. కానీ ప్రభుత్వ ధోరణి అలా కనిపించడం లేదు. యువత పరిష్కారాలు చూపాలి, అయితే ప్రభుత్వాన్ని ప్రశ్నించకూడదు అంటే కుదరదు. అందుకువ దిమాగీ నక్సల్ అనగానే పార్టీ పుట్టుకు వచ్చింది. ఇది ఓ రకంగా ప్రశ్నించడానికే అనుకోవాలి. ప్రశ్నలకు నాయకులు పరిష్కారాలు చూపించడానికి సిద్ధంగా ఉండాలి.

# నేను కూడా దిమాగీ నక్సలైట్‌నే

మొదటి పేజీ తరువాయి




**న్యూఢిల్లీ,ఆగస్ట్18(:** ప్రశ్నించే వారంతా దిమాగీ నక్సల్స్ అంటూ తాజాగా ఆప్ కనన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ఇప్పటికే చిదంబరం తదితరులు ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. తాజాగా అరవింద్ కేజ్రీవాల్ కూడా మోడీ వ్యాఖ్యలకు ఘాటుగానే స్పందించారు. స్వాతంత్ర్య దినోవ్సవ వేడుకల సందర్భంగా దిమాగీ నక్సల్స్ అంటూ ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలపై దుమారం రేగుతూనే ఉంది. మోదీ వ్యాఖ్యలపై స్పందించిన ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజీవ్రాల్.. తను దిమాగీ నక్సల్ అయినందుకు గర్వపడుతున్నానని చెప్పారు. తను నిజమైన దేశభక్తుడినని.. బీజేపీకి భయపడేవాడిని కాదని అన్నారు. 80వ స్వాతంత్ర్య వేడుకల్లో ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదం అయిన విషయం తెలిసిందే. దేశంలో ఆయుధాలు పట్టి అడవుల్లో ఉండే నక్సల్స్ ను అంతం చేశామని.. దిమాగీ నక్సల్స్ హింసను ప్రేరేపించేందుకు ఎదురు చూస్తున్నారని.. సమాజాన్ని తప్పుడు దోవ పట్టించేందుకు సిద్ధంగా ఉన్నారని వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. ల్గ÷ర్యంగా ప్రశ్నించే వారు దిమాగీ నక్సల్స్.. ఎవరైతే బీజేపీకి భయపడకుండా ప్రశ్నిస్తారో వాళ్లంతా మోదీ దృష్టిలో దిమాగీ నక్సల్స్. ఒకవేళ భగత్ సింగ్ , అంబేద్కర్ ఇప్పటికీ బతికే ఉంటే.. వాళ్లను కూడా ప్రధాని మోదీ.. దిమాగీ నక్సల్స్ అనేవారేమోనని మండిపడ్డారు. జవాబుదారీ వ్యవస్థ, అవినీతి లేని సమాజం, ప్రజలకు సౌకర్యాలు, హాస్పిటల్స్ స్కూల్స్, , డ్రైనేజీ సిస్టమ్ మొదలైన వాటిపై ప్రశ్నించే వారు మోదీ దృష్టిలో దిమాగీ నక్సల్సేనా అని ప్రశ్నించారు. నేను నిజమైన దేశ భక్తుడిని అందుకే నేను దిమాగీ నక్సల్.. అంటూ చెప్పుకొచ్చారు.

# బీసీలకు 34 శాతం.. రాజ్యాధికారంలో భాగస్వామ్యం!

మొదటి పేజీ తరువాయి

**అమరావతి, (రక్షణ న్యూస్):**



బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అంటే కేవలం సంఖ్య కాదని.. రాజకీయ ప్రాతినిధ్యంలో వారికి సముచిత భాగస్వామ్యం కల్పించడమేనని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని గతంలో ఇచ్చిన హామీని ఇప్పుడు అమలు చేసి తీరుతామని శాసనసభలో ప్రకటించారు. తరతరాలుగా వెనుకబడిన కులాలకు రాజకీయ అవకాశాలు కల్పించడం ద్వారా నిర్ణయాధికారంలో భాగస్వాములను చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. వ్యవసాయం, చేతివృత్తులు, చిరు వ్యాపారాలు, సేవా రంగాన్ని బీసీ సమాజమే నిలబెట్టిందని పేర్కొన్న సీఎం.. బీసీలకు రిజర్వేషన్ కల్పించడం తెలుగుదేశం పార్టీ రాజకీయ సిద్ధాంతంలో భాగమని స్పష్టం చేశారు.బీసీలకు ప్రాధాన్యం ఇవ్వడంలో తెలుగుదేశం పార్టీకి ముందు, తర్వాత అని చెప్పుకోవాల్సి ఉంటుందని చంద్రబాబు అన్నారు. పార్టీ 45 ఏళ్ల రాజకీయ చరిత్రలో బీసీలను రాజకీయంగా, సామాజికంగా ముందుకు తీసుకెళ్లేందుకు అనేక నిర్ణయాలు తీసుకున్నామని గుర్తుచేశారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావానికి ముందు రాజకీయం కొన్ని వర్గాలకే పరిమితమై ఉండేదని, ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించిన తర్వాత అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించాలనే ఆలోచనతో ముందుకు సాగారని చెప్పారు.ఎర్రన్నాయుడు, యనమల రామకృష్ణుడు, కేఈ కృష్ణమూర్తి, అయ్యన్నపాత్రుడు, దేవేందర్‌గౌడ్ వంటి పలువురు బీసీ నాయకులను రాజకీయంగా ప్రోత్సహించి ఉన్నత స్థాయికి తీసుకువచ్చింది ఎన్టీఆర్‌నని చంద్రబాబు పేర్కొన్నారు. 1986లో తొలిసారిగా స్థానిక సంస్థల్లో బీసీలకు 20 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత ఎన్టీఆర్‌కు దక్కుతుందని, తాను 1995లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత వాటిని 34 శాతానికి పెంచామని వివరించారు. బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడంలో టీడీపీ ఎప్పుడూ ముందుండిందని అన్నారు.2019 నుంచి 2024 వరకు బీసీలు రాజకీయంగా అణచివేతకు గురయ్యారని చంద్రబాబు ఆరోపించారు. బీసీ నాయకులపై రాజకీయ కక్షతో కేసులు పెట్టారని, కొందరిని జైలుకు పంపారని పేర్కొన్నారు. అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్రలను అరెస్టు చేశారని, కూన రవికుమార్, అయ్యన్నపాత్రుడు, పల్లా శ్రీనివాస్, యనమల రామకృష్ణ తదితరులపై కేసులు పెట్టారని తెలిపారు. బీసీలపై రాజకీయ వేధింపులు జరిగినా వారు తమ సిద్ధాంతాన్ని వదులుకోలేదని అన్నారు.బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంలో గతంలో ఎదురైన న్యాయపరమైన అంశాలను కూడా సీఎం ప్రస్తావించారు. 2019లో ప్రభుత్వం మారిన తర్వాత బీసీల రిజర్వేషన్ల విషయంలో అన్యాయం జరిగిందని ఆరోపించారు. జీవో నంబర్ 176ను తీసుకొచ్చినా హైకోర్టు దాన్ని కొట్టివేసిన తర్వాత సుప్రీంకోర్టును ఆశ్రయించలేదని విమర్శించారు. న్యాయపరమైన వ్యవహారాలు తెలియని వ్యక్తి కాదని, గత పాలకుడిపై ఉన్న కేసుల్లో 15 ఏళ్లుగా కింది కోర్టు నుంచి పైకోర్టు వరకు న్యాయపోరాటాలు జరుగుతున్నాయని వ్యాఖ్యానించారు. బీసీలకు ద్రోహం చేయడంలో గత పాలకులు ముందున్నారని ఆరోపించారు.బీసీలపై రాజకీయ దాడులకు సంబంధించిన పలు ఘటనలను కూడా చంద్రబాబు సభలో ప్రస్తావించారు. మాచర్లలో తోట చంద్రయ్య, కంచర్ల జాలయ్య హత్యలకు గురయ్యారని, పొద్దుటూరులో అవినీతిపై పోరాడిన నందం సుబ్బయ్యను దారుణంగా హత్య చేశారని పేర్కొన్నారు. అమర్నాథ్‌గౌడ్ అనే బాలుడిని పెట్రోల్ పోసి చంపిన ఘటనను కూడా ప్రస్తావించారు. బీసీలు ప్రాణాలు కోల్పోయినా తమ రాజకీయ సిద్ధాంతాన్ని మాత్రం వదులుకోలేదని అన్నారు.సామాజిక న్యాయంలో భాగంగా బీసీల్లోని వివిధ వర్గాలకు రాజకీయ అవకాశాలు కల్పిస్తున్నామని సీఎం తెలిపారు. చరిత్రలో తొలిసారిగా వడ్డెర సామాజికవర్గానికి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించామని చెప్పారు. ఎస్సీ సామాజిక వర్గం నుంచి వర్ల రామయ్యను, వడ్డెర సామాజిక వర్గం నుంచి రమాదేవిని ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. ఎన్నికల్లో ఎమ్మెల్యే సీటు ఇవ్వలేకపోయినప్పటికీ సాధారణ మహిళకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించామని తెలిపారు.వడ్డెరలకు ఇప్పటికే 10 శాతం మైనింగ్ లీజులు ఇచ్చామని, లీజుకు చెల్లించే మొత్తంలోనూ సబ్సిడీ అందిస్తున్నామని చంద్రబాబు వివరించారు. రాజకీయ ప్రాతినిధ్యంతో పాటు ఆర్థికంగా, సామాజికంగా బీసీ వర్గాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ మంత్రిమండలి నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో బీసీ ప్రజాప్రతినిధులు శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ధన్యవాదాలు తెలిపారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలైతే గ్రామ పంచాయతీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లు, మున్సిపాలిటీల్లో వారి రాజకీయ ప్రాతినిధ్యం మరింత పెరిగే అవకాశం ఉంది. 34 శాతం అంటే కేవలం అంకె కాదు.. నిర్ణయాధికారంలో భాగస్వామ్యం, రాజకీయంగా ఎదగడానికి అవకాశం, సామాజిక న్యాయానికి బలమైన అడుగు అన్నది ప్రభుత్వ వాదనగా సీఎం స్పష్టం చేశారు.

# రాష్ట్రంలో 1.18 లక్షల హెక్టార్లలో కొబ్బరి సాగు

మొదటి పేజీ తరువాయి

**అమరావతి, ఆగస్ట్ 18 :** కోనసీమలో కొబ్బరి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు తాత్కాలిక ఉపశమనం కాకుండా శాశ్వత పరిష్కారం చూపే దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ, బండారు సత్యానందరావులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ, దెబ్బతిన్న ప్రతి కొబ్బరి చెట్టు స్థానంలో కొత్త మొక్క నాటించడంతో పాటు కాలువలు, డ్రెయిన్ల పూడికతీత ద్వారా సమస్య మూలాలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని వెల్లడించారు. రాష్ట్రంలో 1.18 లక్షల హెక్టార్లలో కొబ్బరి సాగు జరుగుతుండగా, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోనే 0.36 లక్షల హెక్టార్లలో కొబ్బరి సాగవుతోందని మంత్రి తెలిపారు. కోనసీమ జిల్లాలో సుమారు 10 వేల హెక్టార్లలో కొబ్బరి తోటలు కౌలు రైతుల ద్వారా సాగవుతున్నాయని వివరించారు.గత ఐదేళ్లుగా కాలువల్లో సక్రమంగా పూడికతీత చేపట్టకపోవడంతో సముద్రపు ఉప్పునీరు బ్యాక్ వాటర్ రూపంలో వెనక్కి వచ్చి నేలలో లవణీయత పెరిగిందని మంత్రి పేర్కొన్నారు. దీని ప్రభావంతో పైకి ఆరోగ్యంగా కనిపించే కొబ్బరి చెట్లు కూడా అకస్మాత్తుగా కుంగిపోయి చనిపోతున్న పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ సమస్యను తాను స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించానని, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా ఆయా ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితిని పరిశీలించి ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. దెబ్బతిన్న ప్రతి కొబ్బరి మొక్క స్థానంలో కొత్త మొక్క నాటేందుకు ఒక్కో మొక్కకు రూ.1,000 చొప్పున ఆర్థిక సహాయం అందించేలా ప్రతిపాదనలు సిద్ధం చేశామని



మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. కొత్త మొక్కలు నాటడంతోనే సమస్య పరిష్కారం కాదని మంత్రి స్పష్టం చేశారు. కాలువలు, డ్రెయిన్లలో పూడిక తొలగించకుండా ఎన్ని మొక్కలు నాటినా, ఎంత పెట్టుబడి పెట్టినా ఆశించిన ఫలితం ఉండదన్నారు. అందుకే సమస్యకు మూలమైన డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. మొదటి విడతలో శంకరగుప్తం కాలువ పనులకు నిధులు కేటాయించామని, ఉ పముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇప్పటికే శంకుస్థాపన చేశారని తెలిపారు. ఈ పనులు పూర్తయితే రెండు, మూడు నియోజకవర్గాల్లో ఉప్పునీటి సమస్యకు పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. మిగిలిన కాలువలను కూడా ఒక సమగ్ర ప్రాజెక్టుగా చేపట్టి శుభ్రం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.కొబ్బరి రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నామని మంత్రి తెలిపారు. కొబ్బరి అభివృద్ధి మండలి (అఆః) సహకారంతో 2017-18 నుంచి 2024-25 వరకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 5,250 హెక్టార్లను పథకం పరిధిలోకి తీసుకొచ్చినట్లు వివరించారు. కొత్త కొబ్బరి తోటల విస్తరణకు హెక్టారుకు రూ.56 వేల సబ్సిడీని రెండేళ్లలో రూ.28 వేల చొప్పున రెండు సమాన వాయిదాల్లో అందిస్తున్నామన్నారు. ఉద్యానవన తోటల విస్తరణకు సంబంధించిన కార్యక్రమం కింద గుంటలు తవ్వడం, మొక్కలు నాటడం, సాగు పరికరాలు తదితరాలకు మూడు సంవత్సరాల పాటు హెక్టారుకు రూ.2,47,950 వరకు ఆర్థిక సహాయం అందించే అవకాశం ఉందన్నారు. కోనసీమలో కొబ్బరి రైతులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ప్రత్యేక ప్రాంతీయ కొబ్బరి బోర్డు కార్యాలయం ఏర్పాటు చేయాలని 2024లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ కేంద్ర మంత్రికి లేఖ రాశారని మంత్రి గుర్తుచేశారు. కేంద్రంలోని కొబ్బరి బోర్డు సహకారంతో కొత్త ప్లాంటేషన్లను ప్రోత్సహించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.కొబ్బరి రైతుల ఆదాయాన్ని పెంచేందుకు అంతర పంటల సాగును పెద్దఎత్తున ప్రోత్సహిస్తామని అచ్చెన్నాయుడు చెప్పారు. పామాయిల్ తోటల్లో మాదిరిగానే కొబ్బరి తోటల్లో కోకో, అరటి, కూరగాయలు వంటి అంతర పంటలు సాగు చేస్తే రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందన్నారు. ఈ దిశగా వ్యవసాయ, ఉద్యానవన శాఖల ద్వారా రైతులను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. కోనసీమలో దెబ్బతిన్న ప్రతి కొబ్బరి చెట్టు స్థానంలో కొత్త మొక్క నాటించాలన్నదే మా లక్ష్యం. జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రిగా దీనికి ఒక నిర్దిష్ట కాలపరిమితి పెట్టుకుని పనిచేస్తాం. కొత్త మొక్కలు నాటించడంతో పాటు ఉప్పునీటి సమస్యకు కారణమైన కాలువలు, డ్రెయిన్ల సమస్యను కూడా పరిష్కరించి కొబ్బరి రైతులకు శాశ్వత భరోసా కల్పిస్తాం అని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

# చరిత్రలో బీసీలు మరిచిపోలేనిరోజు

మొదటి పేజీ తరువాయి

**అమరావతి, ఆగస్టు 18 (:** 'చరిత్రలో ఈరోజు బీసీలు మరిచిపోలేని రోజు... స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది... గ్రామీణ ప్రాంతాల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు, పట్టణ ప్రాంతాల్లో 33.33 శాతం అమలు కాబోతున్నాయి...' అని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత సంతోషం వ్యక్తంచేశారు. స్థానిక స్వపరిపాలనలో వెనుకబడిన వర్గాలకు సాధికారత కల్పించడంపై శాసనసభలో లఘు చర్చ జరిగింది. మంత్రి సవిత ఈ చర్చను ప్రారంభించారు. బీసీలకు అవకాశం ఇవ్వడం, ప్రాతినిధ్యం కల్పించడం రాజకీయ సాధికారిత కల్పించడం తమ విధి అని చెప్పారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లకు ఈరోజు మంత్రి మండలిలో ఆమోదించామన్నారు. బీసీలకు ఎన్నికల ముందు ఇచ్చిన మరో హామీని నిలబెట్టుకున్నందుకు సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు, మంత్రి నారా లోకేశ్ కు ధన్యవాదాలు తెలియజేశారు స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లకు జగన్ ప్రభుత్వం కోత పెట్టడం వల్ల 16 వేలకు పైగా పదవులకు బీసీలు దూరమయ్యారని ఆవేదన వ్యక్తంచేశారు. వర్షాకాల అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మంగళవారం శాసనసభలో స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల బిల్లు చర్చ సందర్భంగా రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మాత్యులు ఎస్.సవిత మాట్లాడారు. బీసీల పక్షపాత్రి ప్రభుత్వం తమదని మరోసారి రుజువైందన్నారు. బీసీలకు ఎన్నికల్లో ఇచ్చిన మరో హామీని నిలబెట్టుకుంటున్నామన్నారు. స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల కల్పించాలని నిర్ణయించామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 34 శాతం, పట్టణ ప్రాంతాల్లో 33.33 శాతం మేర రిజర్వేషన్లు అమలు చేయబోతున్నామన్నారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల కల్పనపై మంత్రిమండలిలో ఆమోదించా మన్నారు. అసెంబ్లీలో కూడా ఆమోదిస్తున్నా మన్నారు. బీసీల అభ్యున్నతి కోసం ఆనాడు అన్న ఎన్టీఆర్ టీడీపీని స్థాపించారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలనాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు బీసీలకు మొట్టమొదటిసారిగా 1994లో 34 శాతం రిజర్వేషన్లు అమలు చేశారన్నారు. ఇప్పుడు మరోసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్ల కల్పనతో బీసీలకు రాజ్యాధికారంలో అవకాశం కలుగుతుందన్నారు. తమను తాము పాలించుకునే అవకాశం కలుగుతుందని, చరిత్రలో నేడు మరిచిపోలేని రోజు అని మంత్రి సవిత ఆనందం వ్యక్తం చేశారు. బీసీలకు మరోసారి రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించడానికి సీఎం చంద్రబాబు నిర్ణయించారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్లు కల్పించబోతున్నామని చెప్పారు. బీసీలకు రాజకీయ పట్టం కల్పిస్తున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్‌కు సవిత ధన్యవాదాలు తెలిపారు. చంద్రబాబు రాకతో బీసీలకు మరోసారి మంచిరోజులు వచ్చాయన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరవాత మొదటి బ్జడెట్‌లో రూ.39 వేల కోట్లు, రెండో బ్జడెట్ లో రూ.47 వేల కోట్లు, మూడో బడ్జెట్‌లో రూ.51 వేల కోట్లు బీసీలకు కేటాయించామని చెప్పారు. అధికారంలోకి రాగానే స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేశామని, చట్టసభలలో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు అసెంబ్లీలో తీర్మానం చేసి, కేందప్రభుత్వ తదుపరి చర్యకు పంపించామని చెప్పారు. నామినేటెడ్ పోస్టుల భర్తీలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.

26–5–26 rakshana main_Layout 1 8/19/2026 5:30 AM Page 3



# ఓర్వకల్లు డ్రోన్ సిటీకి ప్రపంచవ్యాప్త గుర్తింపు

మొదటి పేజీ తరువాయి

**కర్నూలు,ఆగస్ట్18):** డ్రోన్ సిటీకి దేశంలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు రానుందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడుఅన్నారు. అన్ని రంగాల్లో ఇప్పుడు డ్రోన్‌ల వినియోగం పెరిగిందని పేర్కొన్నారు. కర్నూలు సమీపంలోని ఓర్వకల్లు మండలం పాలకొలను వద్ద ఏర్పాటు చేస్తున్న డ్రోన్ సిటీలో వివిధ డ్రోన్ సంస్థలకు చెందిన సీఈవోలతో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో 6 లక్షల డ్రోన్‌ల అవసరం ఉండగా.. ప్రస్తుతం 40 వేల డ్రోన్లు మాత్రమే ఉన్నాయని వివరించారు. కర్నూలు జిల్లాలో డ్రోన్ సిటీపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి పెట్టారని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్ చూసి.. డ్రోన్ కంపెనీలు ముందుకు వస్తున్నాయని తెలిపారు. ఓర్వకల్లులో 600 ఎకరాల్లో డ్రోన్ సిటీ ఏర్పాటు అవుతుందని తెలిపారు. ఈ సిటీలో డ్రోన్ల తయారీ, ప్రొడక్షన్, శిక్షణ అన్ని ఉంటాయని వివరించారు. ఇక్కడ ఏర్పాటు చేసే సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రాయితీలు, ప్రోత్సాహకాలు ఉంటాయని అన్నారు. డ్రోన్ శక్తిని వాటి పనితీరును ప్రధాని మోదీ గుర్తించారని చెప్పారు. మన టెక్నాలజీని ఉపయోగించి



మనమే డ్రోన్ తయారు చేసి.. విదేశాలకు ఎగుమతి చేయాలని ప్రధాని మోదీ సంకల్పించారని గుర్తు చేశారు. విదేశాల నుంచి డ్రోన్ల దిగుమతిని కేంద్రం నిషేధించిందని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి గుర్తు చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ఈ డ్రోన్ సిటీ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. భారతదేశంలోనే తొలి అతిపెద్ద డ్రోన్ సిటీ ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. వివిధ డ్రోన్ కంపెనీలతో సమీక్ష నిర్వహించి వారి అభిప్రాయాలు తెలుసుకోంటామని తెలిపారు. 150 కంపెనీలకు చెందిన డ్రోన్ సంస్థల ప్రతినిధులతో ఈ కార్యక్రమం నిర్వహిచడం పట్ల కేంద్ర మంత్రి రామ్మోహన నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఇదిలావుంటే అసెంబ్లీలో డీఎస్సీ-2025పై చర్చకు రావాలని మంత్రి నారా లోకేశ్ ఆహ్వానిస్తే.. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ తప్పించుకుని తిరుగుతున్నారని రామ్మోహన నాయుడు ఎద్దేవా చేశారు. మంత్రి లోకేశ్ సవాల్ స్వీకరించి.. అసెంబ్లీలో చర్చకు రావాలని వైఎస్ జగన్‌కు ఆయన స్పష్టం చేశారు. ఓర్వకల్లులో కేంద్ర మంత్రి రామ్మోహన నాయుడు మాట్లాడుతూ.. మెగా డీఎస్సీపై అసెంబ్లీలో చర్చకు లోకేశ్ సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అసెంబ్లీకి వస్తే తన కుట్ర బయట పడుతోందనే భయంతో వైఎస్ జగన్.. చర్చకు రావడం లేదన్నారు. కూటమిపై దుష్ప్రచారం చేసి.. తన ఉనికిని కాపాడుకోవాలని వైఎస్ జగన్ చూస్తున్నారని విమర్శించారు. టీచర్లను లిక్కర్ షాపుల వద్ద నిలబెట్టిన వ్యక్తి వైఎస్ జగన్ అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. టీచర్లను చూస్తే వైఎస్ జగన్‌కి కోపం, కక్ష అని చెప్పారు. మెగా డీఎస్సీలో ఎలాంటి అక్రమాలు లేకుండా.. పూర్తి పారదర్శకంగా వేలాది టీచర్ల పోస్టులు భర్తీ చేశామని కేంద్ర మంత్రి వివరించారు. ఏ ప్రభుత్వం చేయని టీచర్ ఉద్యోగాలు.. తాము భర్తీ చేశామని వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడులు తీసుకురావడానికి మంత్రి నారా లోకేశ్ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రెండేళ్లలోనే ఏపీలో ఊహించని అభివృద్ధి జరిగిందని రామ్మోహన నాయుడు తెలిపారు.

# సీమ తాగునీటికి తొలి ప్రాధాన్యం

మొదటి పేజీ తరువాయి

**విజయవాడ, (రక్షణ న్యూస్):**

ఎల్‌నినో వంటి ప్రతికూల వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో రాయలసీమలో 2027 జూలై వరకు తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అధికారులను ఆదేశించారు. తుంగభద్ర డ్యాంలో నీటి లభ్యత, రాష్ట్రానికి వచ్చే వాటా, ఎల్ఎల్‌సీ, హెచ్ఎల్‌సీ నీటి కేటాయింపులు, రాయలసీమ తాగునీటి అవసరాలపై విజయవాడ క్యాంపు కార్యాలయంలో మంత్రి సమగ్ర సమీక్ష నిర్వహించారు. రాయలసీమ ప్రాంత ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, ఇరిగేషన్ ఉన్నతాధికారులు, తుంగభద్ర డ్యాం ఇంజినీర్లు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావంతో నీటి లభ్యతపై అనిశ్చిత పరిస్థితులు నెలకొనే అవకాశం ఉన్నందున ప్రతి నీటి చుక్కను అత్యంత పొదుపుగా వినియోగించాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాయలసీమలో 2027 జూలై వరకు తాగునీటి కొరత రాకుండా ఇప్పటి నుంచే ప్రణాళిక రూపొందించుకోవాలని అధికారులను ఆదేశించారు. పరిమితంగా లభించే నీటి వనరులను ప్రాధాన్యతా క్రమంలో వినియోగించాలని స్పష్టం చేశారు. తుంగభద్ర డ్యాంలో రాష్ట్రాల వాటాలపై అధికారులు మంత్రికి వివరించారు. తుంగభద్ర నీటిలో కర్ణాటకకు 65.56 శాతం, ఆంధ్రప్రదేశ్‌కు 31.36 శాతం, తెలంగాణకు 3.07 శాతం వాటా ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుత అంచనాల ప్రకారం ఈ ఏడాది తుంగభద్ర డ్యాంకు సుమారు 105 టీఎంసీల నీరు మాత్రమే వచ్చే అవకాశం ఉందని వివరించారు. అందులో ఆంధ్రప్రదేశ్‌కు సుమారు 32.9 టీఎంసీల నీరు అందుబాటులో ఉండే అవకాశం ఉందన్నారు. ఏపీ వాటాగా లభించే 32.9 టీఎంసీలలో హెచ్ఎల్‌సీకి 11.88 టీఎంసీలు, ఎల్ఎల్‌సీకి 16.09 టీఎంసీలు, కే.సీ. కెనాల్‌కు 4.95 టీఎంసీల చొప్పున నీరు అందే అవకాశం ఉందని అధికారులు వివరించారు. పరిమిత నీటి నిల్వలను ప్రధానంగా తాగునీటి అవసరాలకు వినియోగించాలని మంత్రి ఆదేశించారు. తాగునీటి చెరువులను నింపడానికే ప్రాధాన్యత ఇవ్వాలని, ఇతర అవసరాలకు నీటి వినియోగంపై అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఎల్‌నినో నేపథ్యంలో 2027 జూలై వరకు తాగునీటికే ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని కేంద్రం సూచించిన పరిస్థితులను మంత్రి ప్రస్తావించారు. నీటి లభ్యత తక్కువగా ఉన్న సమయంలో ముందస్తు ప్రణాళిక లేకుండా వ్యవహరిస్తే భవిష్యత్తులో



తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. రాయలసీమలో తాగునీటి అవసరాలను ముందుగానే అంచనా వేసి, అందుబాటులో ఉన్న నీటిని సమర్థంగా వినియోగించేలా కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం సమర్థవంతమైన వాటర్ మేనేజ్‌మెంట్ ద్వారా రాయలసీమ ప్రజలకు తాగునీటి భద్రత కల్పించేందుకు చర్యలు చేపడుతోందని మంత్రి తెలిపారు. కరువు పరిస్థితుల్లోనూ ప్రజలకు తాగునీరు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో మాదిరిగా ముందుచూపు లేకుండా నీటిని వినియోగిస్తే రిజర్వాయర్లలో నిల్వలు మిగలవని వ్యాఖ్యానించారు. నీటి కొరతపై ప్రజలకు వాస్తవ పరిస్థితులను వివరించి అప్రమత్తం చేయాల్సిన బాధ్యత ప్రతిపక్షాలపైనా ఉందని నిమ్మల రామానాయుడు అన్నారు. ప్రజలను అప్రమత్తం చేయాల్సిన సమయంలో తప్పుదోవ పట్టించేలా ప్రకటనలు చేయడం, ఆందోళనకు గురిచేసేలా వ్యవహరించడం సరికాదని సూచించారు. నీటి లభ్యత, కేటాయింపులు, భవిష్యత్ అవసరాలపై వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని అన్నారు.


సమీక్షలో రాయలసీమ ప్రాంత ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో తాగునీటి అవసరాలు, సాగునీటి పరిస్థితులు, తుంగభద్ర నీటి వినియోగానికి సంబంధించిన అంశాలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఆయా ప్రాంతాల అవసరాలకు అనుగుణంగా నీటి నిర్వహణ చేపట్టాలని అధికారులకు సూచించారు. సమావేశంలో ఎమ్మెల్యేలు కాల్వ శ్రీనివాసులు, పరిటాల సునీత, జేసీ అస్మిత్‌రెడ్డి, బండారు శ్రావణి, బొగ్గుల దస్తగిరి, దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, జయనాగేశ్వరరెడ్డి, ఎమ్మెల్సీ బీటీ నాయుడు, ఆలూరు ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, మంత్రాలయం ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి, ఆదోని టీడీపీ ఇన్‌చార్జి మీనాక్షి నాయుడు, ఇరిగేషన్ సలహాదారు ఎం. వెంకటేశ్వరరావు, ఈఎన్‌సీలు నరసింహమూర్తి, వరప్రసాద్, కర్నూలు సీఈ కబీర్‌భాషా, తుంగభద్ర డ్యాం సీఈ నారాయణనాయక్, కడప సీఈ బాలచంద్రరెడ్డి తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# హైకోర్టులో మీడియేషన్, ఆర్బిట్రేషన్ కేంద్రాలు

మొదటి పేజీ తరువాయి

**అమరావతి, (రక్షణ న్యూస్):**

రాష్ట్ర హైకోర్టులో మీడియేషన్ సెంటర్, ఆర్బిట్రేషన్ సెంటర్ల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందని న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖల మంత్రి ఎన్ఎండీ ఫరూక్ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంగళవారం వెలగపూడి సచివాలయంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో న్యాయ శాఖకు సంబంధించిన పలు కీలక అంశాలకు ఆమోదం లభించినట్లు ఆయన వెల్లడించారు. పెండింగ్ కేసుల పరిష్కారంతో పాటు ప్రజలకు సత్వర న్యాయ సేవలు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. హైకోర్టులో 14 మంది సిబ్బందితో మీడియేషన్ సెంటర్‌ను, 15 మంది సిబ్బందితో ఆర్బిట్రేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి వివరించారు. వివాదాలను కోర్టుల వెలుపల పరస్పర అంగీకారంతో పరిష్కరించుకునేందుకు మీడియేషన్, ఆర్బిట్రేషన్ కేంద్రాలు దోహదపడతాయని తెలిపారు. దీనివల్ల న్యాయస్థానాలపై కేసుల భారాన్ని కొంతవరకు




తగ్గించడంతో పాటు వివాదాల పరిష్కారంలో వేగం పెరిగే అవకాశం ఉందన్నారు. హైకోర్టులో పరిపాలనా సౌలభ్యం కోసం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఏఓ) పోస్టును భర్తీ చేసేందుకు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపిందని ఫరూక్ తెలిపారు. డైరెక్టరేట్ ఆఫ్ ప్రిజన్స్ పరిధిలో పనిచేస్తున్న పీపీ లేదా ఏపీపీని డిప్యుటేషన్‌పై ఏఓగా నియమించే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. రాష్ట్రంలో న్యాయ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు న్యాయ వ్యవస్థలో పరిపాలనా సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి పేర్కొన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి, సత్వర న్యాయం అందించేందుకు న్యాయ శాఖకు సంబంధించిన అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఇప్పటికే హైకోర్టులో 'రిజిస్ట్రార్ (కోర్టు కేస్ అండ్ మేనేజ్‌మెంట్)' పోస్టు సృష్టికి ప్రభుత్వం చర్యలు తీసుకుందని ఫరూక్ తెలిపారు. కేసుల నిర్వహణ, విచారణ ప్రక్రియను మరింత సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు ఈ చర్యలు దోహదపడతాయని చెప్పారు. జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) చట్టం కింద నమోదయ్యే కేసుల విచారణ కోసం విశాఖపట్నంలో ప్రత్యేక కోర్టును ఏర్పాటు చేసినట్లు మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ప్రత్యేక న్యాయ సదుపాయాలను విస్తరించడం ద్వారా కేసుల విచారణలో జాప్యాన్ని తగ్గించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. న్యాయ సేవలను విస్తృతం చేయడం, ప్రత్యామ్నాయ వివాద పరిష్కార విధానాలను ప్రోత్సహించడం ద్వారా న్యాయస్థానాల్లో పెండింగ్ కేసుల సంఖ్యను తగ్గించేందుకు వీలవుతుందని మంత్రి ఎన్ఎండీ ఫరూక్ పేర్కొన్నారు. ప్రజలకు వేగవంతమైన, సులభమైన న్యాయ సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

# తెలుగు చిత్ర పరిశ్రమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

మొదటి పేజీ తరువాయి





**విజయవాడ, (రక్షణ న్యూస్):**

తెలుగు సినిమా పరిశ్రమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. కళలు, కళాకారులను ప్రోత్సహించడంతో పాటు రాష్ట్రంలో చిత్ర పరిశ్రమకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. విజయవాడ ఏ ప్లస్ కన్వెన్షన్ సెంటర్‌లో విబి ఎంటర్‌టైన్‌మెంట్స్ ఆధ్వర్యంలో 'సేవ్ ఆర్టిస్ట్ -- సేవ్ టాలెంట్' నినాదంతో నిర్వహించిన 'వెండితెర -- ఓటీటీ అవార్డ్స్ 2025-26' కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విజయవాడకు మొదటి నుంచీ సాంస్కృతిక, సినీ రంగాలతో అనుబంధం ఉందన్నారు. నగరం నుంచి ఎంతోమంది నటులు, సాంకేతిక నిపుణులు చిత్ర పరిశ్రమలో ఉన్నత స్థాయికి ఎదిగారని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో సినిమా షూటింగ్‌లకు ఉచితంగా, సింగిల్ విండో విధానంలో వేగంగా అనుమతులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఎన్నో అద్భుతమైన సహజ, చారిత్రక లొకేషన్లు ఉన్నాయని, వాటిని చిత్రీకరణలకు వినియోగించుకోవాలని సూచించారు. రాష్ట్రంలో డబ్బింగ్, రికార్డింగ్, రీ-రికార్డింగ్ థియేటర్ల ఏర్పాటుకు నిర్మాతలు ముందుకు రావాలని మంత్రి కోరారు. ఈ అంశంపై ఇప్పటికే టాలీవుడ్ నిర్మాతలతో చర్చలు జరిపినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నాయకత్వంలో, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో సినీ పరిశ్రమను మరింత విస్తరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. చిత్ర పరిశ్రమకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చే వారికి భూ కేటాయింపులు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. హైదరాబాద్ తరహాలో విజయవాడలోనూ తరచూ సినీ కార్యక్రమాలు, అవార్డు వేడుకలు నిర్వహించాలని మంత్రి సూచించారు. 'వెండితెర -- ఓటీటీ అవార్డ్స్' కార్యక్రమాన్ని ప్రతి ఏడాది మరింత ఘనంగా నిర్వహించాలని నిర్వాహకులను కోరారు. కళాకారులను ప్రోత్సహించడం ద్వారా కొత్త ప్రతిభకు అవకాశాలు లభిస్తాయని తెలిపారు. కార్యక్రమానికి హాజరైన సినీ ప్రముఖులు మంత్రి కందుల దుర్గేష్ చొరవతో రాష్ట్రంలో చిత్ర పరిశ్రమకు మళ్లీ అనుకూల వాతావరణం ఏర్పడుతోందని ప్రశంసించారు. మన సంస్కృతి, కళలను పరిరక్షించడంతో పాటు యువ కళాకారుల ప్రతిభకు ప్రోత్సాహం అందించడమే అవార్డుల కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా నిర్మాత రామకృష్ణ, దర్శకుడు శరత్ ఆధ్వర్యంలో విక్రమ్, శ్రీ గాయత్రి ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతున్న పల్లెటూరి ప్రేమకథ 'ఉత్తరం' సినిమా పాటను మంత్రి చేతుల మీదుగా విడుదల చేశారు. సంగీత దర్శకుడు మహిమదన్ స్వరపరిచిన పాటను అతిథులు అభినందించారు. సినిమా విజయవంతం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏపీ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సభ్యులు కే.ఎస్. రామారావు, ప్రముఖ హీరో వడ్డే నవీన్, సంగీత దర్శకులు రఘు కుంచె, సినీ నటులు దివ్యవాణి, అనిత, రాజీవ్ కనకాల, సమీర భరద్వాజ్, ఆట సందీప్, జ్యోతి, 'బింబిసార' ఫేమ్ బేబీ శ్రీదేవి, మాజీ ఎఫ్‌డీసీ చైర్మన్ అంబికా కృష్ణ, కార్యక్రమ నిర్వాహకులు విష్ణు బొప్పన, రవికుమార్, అనిత తదితరులు పాల్గొన్నారు.

# వినికిడి లోపం ఉన్న విద్యార్థులకు ప్రత్యేక డిగ్రీ కళాశాల

**విజయవాడ/అమరావతి, (రక్షణ న్యూస్)**



PRESS NOTE

The Government of Andhra Pradesh, vide G.O.Ms.No.16, Department for Women, Children, Differently Abled & Senior Citizens (Prog.II), dated 31.07.2026, has accorded permission to establish a Government Degree College exclusively for Hearing-Impaired Students at Vedullapalli, Bapatla, from the Academic Year 2026-27.

The Degree College for Hearing-Impaired Students has been established under the "Indradanussu – Inclusive Development Programme for Persons with Disabilities", announced by the Hon'ble Chief Minister on the occasion of the International Day of Persons with Disabilities.

Applications are invited from eligible Hearing-Impaired students for admission to the following course for the Academic Year 2026–27:

- **Course:** B.Com. (Computer Applications as Major) with AI Certification Course
- **Sanctioned Intake:** 30 Students
- **Place:** Vedullapalli, Bapatla
- **Academic Year:** 2026–27

Eligible Hearing-Impaired students are requested to apply for admission and make use of this unique opportunity for higher education, skill development, and enhanced employment opportunities.

For any further information please contact the Principal, Government Degree College for Hearing Impaired (Contact No. 9000013633, 9948372899)

(M.Venugopal Reddy)
DIRECTOR (FAC)
Welfare of Differently Abled, Transgender & Senior Citizens

DIRECTOR
Welfare of Differently Abled, Transgender & Sr. Citizens
A.P. VIJAYAWADA

: వినికిడి లోపం ఉన్న విద్యార్థులకు ఉన్నత విద్యలో మరిన్ని అవకాశాలు కల్పించే లక్ష్యంతో బాపట్ల జిల్లా వెదుళ్లపల్లిలో ప్రత్యేక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వం పరిపాలనా అనుమతులు మంజూరు చేసిందని విభిన్న ప్రతిభావంతులు, ట్రాన్స్‌జెండర్, వయోవృద్ధుల సంక్షేమ శాఖ డైరెక్టర్ (ఎఫ్ఏసీ) ఎం. వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. మహిళలు, శిశువులు, విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ (ప్రోగ్రామ్--××) జీఓఎంఎస్ నం.16, తేదీ 31-07-2026 ద్వారా నూతన కళాశాల ఏర్పాటుకు అనుమతి లభించిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ప్రకటించిన లి'ఇంద్రధనుస్సు--దివ్యాంగుల సమగ్ర అభివృద్ధి కార్యక్రమం'లిలో భాగంగా ఈ ప్రత్యేక కళాశాలను ఏర్పాటు చేస్తున్నట్లు వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. వినికిడి లోపం ఉన్న విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించడంతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునేలా కోర్సులను రూపొందించినట్లు వివరించారు. 2026--27 విద్యా సంవత్సరం నుంచే తరగతులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. కళాశాలలో బీకాం (కంప్యూటర్ అప్లికేషన్స్) ప్రధాన సబ్జెక్టుగా, దానికి అనుబంధంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సర్టిఫికేషన్ కోర్సు అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కోర్సుకు మొత్తం 30 సీట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. అర్హత కలిగిన వినికిడి లోపం ఉన్న విద్యార్థినీ, విద్యార్థుల నుంచి ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం సాంకేతిక రంగంలో వేగంగా మార్పులు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో వినికిడి లోపం ఉన్న విద్యార్థులు కూడా ఆధునిక విద్య, సాంకేతిక నైపుణ్యాలను పొందేలా ఈ కళాశాల దోహదపడుతుందని వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. విద్యతో పాటు ఏఐ, కంప్యూటర్ అప్లికేషన్స్ వంటి ఆధునిక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటే భవిష్యత్తులో మెరుగైన ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థులకు సాధారణ విద్యా వ్యవస్థతో పాటు ప్రత్యేక విద్యా వాతావరణం, అవసరమైన సహాయక సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావడం ద్వారా వారి ప్రతిభను మరింత వెలికితీయవచ్చని అధికారులు తెలిపారు. ఉన్నత విద్యకు ఆర్థిక, సామాజిక పరిమితులు అడ్డంకిగా మారకుండా ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాల ద్వారా అవకాశాలను విస్తరిస్తోందని పేర్కొన్నారు. ప్రవేశాలకు సంబంధించిన దరఖాస్తులు, అర్హతలు, ఇతర వివరాల కోసం బాపట్ల జిల్లా వెదుళ్లపల్లిలోని ప్రభుత్వ వినికిడి లోపం ఉన్న విద్యార్థుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌ను సంప్రదించాలని సూచించారు. మరిన్ని వివరాలకు 90000 13633, 99483 72899 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చని డైరెక్టర్ తెలిపారు.

26–5–26 rakshana main_Layout 1 8/19/2026 5:30 AM Page 4



# ఇరుముడికి యూ/ఎ సర్టిఫికెట్


## రామ్‌చరణ్ గెస్ట్ రోల్ ప్రచారాలను ఖండించిన టీమ్




టాలీవుడ్ మాస్ మహారాజా రవితేజ నటిస్తున్న తాజా సంచలన చిత్రం 'ఇరుముడి' థియేట్రికల్ విడుదలకు సర్వం సిద్ధం చేసుకుంది. దర్శకుడు శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో మరియు ట్రేడ్ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే తాజాగా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ సినిమా 'యు/ఎ' సర్టిఫికేట్‌ను సొంతం చేసుకుంది. అలాగే సినిమా రన్‌టైమ్‌ను రెండు గంటల ఇరవై ఐదు నిమిషాల నిడివితో లాక్ చేసినట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రంలో రవితేజ పూర్తి భిన్నమైన, సరికొత్త పాత్రలో కనిపించనున్నారు. మధ్యతరగతి కుటుంబసభ్యుడిగా, కూతురు పాత్రలో నటించిన బేబీ నక్షత్రాతో ఆయన సాగే అనుబంధం ఈ సినిమాకు ప్రధాన భావోద్వేగ బలంగా నిలవనుంది. ముఖ్యంగా ఆల్కహాల్ వ్యసనంతో పోరాడే ఒక మధ్యతరగతి వ్యక్తి జీవితం, భవిష్యత్తులో అయ్యప్ప దీక్షను స్వీకరించి మాల ధరించిన తర్వాత ఎలాంటి ఆధ్యాత్మిక పరివర్తన చెందుతుందనే కోణంలో ఈ కథ సాగనుంది. గ్రామీణ వాతావరణం, సహజసిద్ధమైన లొకేషన్లు మరియు ఏజెన్సీ ప్రాంతాల నేపథ్యంలో ఈ సినిమా సాగుతుందని, ఇది ప్రేక్షకులకు ఒక కొత్త అనుభూతిని పంచుతుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. ఈ చిత్రంలో రవితేజ సరసన ప్రియా భవానీ శంకర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, సాయి కుమార్, అజయ్ ఘోష్, స్వసిక తదితరులు కీలక పాత్రలలో కనిపించనున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఈ సినిమా ఆగస్టు 21వ తేదీన ప్రపంచవ్యాప్తంగా భారీ ఎత్తున గ్రాండ్ థియేట్రికల్ విడుదలకు సిద్ధమవుతోంది.

# మాళవికా మోహనన్ గ్లామరస్ ఫోజులు..

పాన్ ఇండియా నటి మాళవికా మోహనన్ తన సరికొత్త గ్లామరస్ ఫొటోషూట్‌తో అభిమానులను మంత్రముగ్ధులను చేస్తోంది. ఎల్లప్పుడూ క్లాసీ, స్టైలిష్ లుక్స్‌తో ఆకట్టుకునే ఈ భామ, తాజాగా పంచుకున్న పిక్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. కళ్ళు మూసుకుని, చిరునవ్వులు చిందిస్తూ, జుట్టును నెమ్మదిగా సవరిస్తూ ఆమె ఇచ్చిన పోజులు కుర్రకారు హృదయాలను కొల్లగొడుతున్నాయి. ప్రకృతి ఒడిలో ఆమె మెరిసిపోతున్న తీరును చూసి అభిమానులు లైకులు, కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. ఈ ఫోటోషూట్‌లో మాళవికా ఎంతో సింపుల్‌గా, ట్రెండీగా కనిపించారు. వి-నెక్‌లైన్ కలిగిన వైట్ రిబ్బెడ్ క్లాసిక్ క్రాప్ టాప్‌కు తోడుగా, నలుపు మరియు తెలుపు రంగుల నిలువు గీతలు ఉన్న హై-వేస్ట్ వైడ్-లెగ్ ట్రౌజర్స్ ధరించారు. ఇక పచ్చని చెట్లు, విశాలమైన ఆకాశం నేపథ్యంలో ఆమె ఇచ్చిన ఈ పోజులు విలేజ్ అండ్ రిసార్ట్ వైబ్స్‌ని ఇస్తూ ఫ్యాషన్‌ప్రియులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ వెకేషన్ పిక్స్‌ను షేర్ చేస్తూ మాళవిక ఒక భావోద్వేగమైన క్యాప్షన్ కూడా ఇచ్చారు. "నాకు ఎప్పుడూ ప్రయాణాలంటే చాలా ఇష్టం. కేవలం విశ్రాంతి కోసమే కాదు, సరికొత్త ప్రాంతాలకు వెళ్లడం, కొత్త సంస్కృతులను తెలుసుకోవడం నాకు ఎంతో ఉత్సాహాన్ని ఇస్తుంది. ఒక కొత్త ప్రదేశంలో అడుగుపెట్టి ప్రపంచాన్ని వేరే కోణంలో చూసినప్పుడు నాలో ఎంతో జీవం వచ్చినట్లు అనిపిస్తుంది" అని ఆమె తెలిపారు.






# లైట్ పర్పుల్ లుక్‌లో అనన్య పాండే మెస్మరైజ్.. ఫ్యాన్స్ ఫిదా!

బాలీవుడ్ యంగ్ బ్యూటీ, యూత్ ఐకాన్ అనన్య పాండే తన గ్లామర్, ట్రెండీ స్టైల్‌తో ఎప్పటికప్పుడు వార్తల్లో నిలుస్తోంది. నటనలోనే కాకుండా ఫ్యాషన్ ప్రపంచంలోనూ తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న ఈ భామ, తాజాగా షేర్ చేసిన స్పోర్టీ అండ్ స్టైలిష్ పిక్స్ సోషల్ మీడియాలో సెన్సేషన్ సృష్టిస్తున్నాయి. జిమ్ వేర్‌లో సరికొత్త గ్లామర్‌తో మెరిసిపోతున్న అనన్య ఫోటోలు చూసి కుర్రకారు ఫిదా అవుతున్నారు. ఆమె స్టైలిష్ లుక్ ప్రస్తుతం నెట్టింట విపరీతంగా ట్రెండ్ అవుతోంది. ఆ విశేషాలు చూద్దాం..

ఈ ఫోటోషూట్‌లో అనన్య పాండే స్కెచర్స్ ఇండియా బ్రాండ్‌కు చెందిన లైట్ పర్పుల్ జియోమెట్రిక్ ప్రింటెడ్ యాక్టివ్‌వేర్ సెట్ ధరించారు. ఇందులో స్పోర్ట్స్ బ్రా, మ్యాచింగ్ హై-వేస్టెడ్ షార్ట్స్ ధరించి తన ఫిట్‌నెస్‌ను ఎలివేట్ చేశారు. ఇక దీనికి తోడు మింట్ గ్రీన్ స్కెచర్స్ స్నీకర్స్, వైట్ సాక్స్, హై పోనీటైల్ హెయిర్ స్టైల్‌తో ఎంతో క్యూట్‌గా, ఎనర్జిటిక్‌గా కనిపించారు. తన లేటెస్ట్ ఫోటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేస్తూ అనన్య ఒక క్రేజీ క్యాప్షన్ జోడించారు. నా స్కెచర్స్ హాట్‌షాట్స్ ఇప్పుడు సిటీలోకి వచ్చాయి.. ఇవి నాకు బాగా నచ్చాయి.. మీరు కూడా మీవి వెంటనే సొంతం చేసుకోండి" అంటూ స్కెచర్స్ బ్రాండ్‌ను ప్రమోట్ చేశారు.

# సంక్రాతి బరిలో మెగా 158 మూవీ

మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం మెగా158 నుంచి సినీ అభిమానులకు అదిరిపోయే అప్‌డేట్ వచ్చింది. ఈ చిత్రాన్ని సంక్రాంతి 2027 కానుకగా థియేటర్లలోకి తీసుకురావడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. అనుకున్న ప్లాన్ ప్రకారం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇప్పటికే దాదాపు 40 రోజుల చిత్రీకరణ విజయవంతంగా పూర్తయింది. సినిమాకు సంబంధించి ఫస్ట్ హాఫ్ ఎడిటింగ్ దాదాపు పూర్తయి లాక్ అయినట్లు సమాచారం. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన తాజా షెడ్యూల్ హైదరాబాద్‌లో శరవేగంగా జరుగుతోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా, భారీ బ్జడెట్‌తో ఈ విజువల్ స్పెక్టాకిల్‌ను నిర్మిస్తోంది. మెగాస్టార్ పుట్టినరోజైన ఆగస్టు 22న సినిమా నుంచి అదిరిపోయే అఫీషియల్ అప్‌డేట్ విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. బాబీ డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమా మీద భారీ అంచనాలు ఉన్నాయి. మన శంకర వరప్రసాద్ గారు లాంటి బ్లాక్ బస్టర్, వాల్తేరు వీరయ్య లాంటి కాంబో కావడంతో ఈ సినిమా మీద కూడా ముందు నుంచి అందరి ఫోకస్ ఉంది. ఇప్పటికే సంక్రాంతికి అనిల్ రావిపూడి వెంకటేష్ కళ్యాణ్ రామ్ సినిమా. రవితేజ శ్రీవిష్ణు ఎంటర్‌టైనర్, శర్వానంద్– శ్రీనువైట్ల కాంబో చిత్రం, ప్రశాంత్ వర్మ 'మహాకాళి', సాయి దుర్గా తేజ్ సంబరాల ఏటిగట్టు సినిమాలు ఉండగా ఇప్పుడు మెగాస్టార్ సినిమా కూడా అదే సీజన్ మీద కన్నేయడంతో ఏం జరగనుంది అనేది చూడాలి.




Publisher & Printer: G. Narendra, C.G. Palem, Bapatla, Bapatla District